విద్యార్థులతో కలసి భోజనం చేస్తున్న కలెక్టర్ వెంకటేశ్, సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా

గిరిజన బాలుర పాఠశాలలో కలెక్టర్ నిద్ర

కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లాతో పాఠశాలలో భోజనం

సిర్పూర్(టీ), సెప్టెంబర్ 30 : మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో సోమవారం రాత్రి కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే పాఠశాలలో విద్యార్థులతో కలసి నిద్రించారు. తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ ఆదేశాల మేరకు కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లాతో కలిసి సోమవారం రాత్రి పాఠశాల ఆవరణలో పరిసరాలతో పాటు, ప్రతి రూమును పరిశీలించారు. విద్యార్థులతో కాసేపు ముచ్చటించి, భోజనం చేశారు. అనంతరం స్టడీ ఆవర్‌లో విద్యార్థులకు క్లాస్‌లు చెప్పారు. వారి నుంచి సరైన సమాధానాలు రాబట్టారు. ప్రణాళికా ప్రకారం కష్టపడి చదివి, అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ప్రభాకర్ రావు, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సత్యనారాయణ. ఎస్ఐ కమలాకర్, ఏపీఎం దుర్గయ్య, ఏటీడబ్ల్యూ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులతో కలసి మాట్లాడుతున్న రాజేశ్ సతీమణి కుశుమల

'బాధ్యులను శిక్షించి న్యాయం చేయాలి'

మందమర్రి, సెప్టెంబర్ 30 : తమ భూమిని బలవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకొని భర్త బలవన్మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించి, తమకు న్యాయం చేయాలని దాసిరి రాజేశ్ సతీమణి కుశుమల కోరారు. మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని భగత్ సింగ్‌నగర్ కాలనీకి చెందిన దాసరి నారాయణ, రమాదేవి దంపతుల కొడుకు రాజేశ్(32) నాలుగు రోజుల క్రితం హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి నిజాం చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. బాధిత కుటుంబ సభ్యులు సోమవారం తమ నివాసంలో విలేకరులతో మాట్లాడారు. ప్రేమ వివాహం చేసుకొని హైదరాబాద్‌లో సంతోషంగా ఉంటున్న తమ జీవితంలోకి మంచిర్యాలకు చెందిన కొత్తపల్లి శ్రీనివాస్, బొంతల వినయ్ కుమార్ వ్యాపారం పేరిట ప్రవేశించి, తీవ్ర అన్యాయం చేశారని కుశుమల వాపోయింది. అప్పుగా ఇచ్చిన డబ్బుకు 10 నుంచి 20 శాతం వడ్డీని అక్రమంగా తమ నుంచి వసూలు చేసుకున్నారని తెలిపింది. డబ్బు మొత్తం ఇచ్చినా ఇంకా రావాలని తన పేరుతో పెద్దపల్లి జిల్లా ఓదెలలో గల లక్షల విలువ చేసే 1.12 ఎకరాల భూమిని వినయ్ స్నేహితులు కొత్తపల్లి శ్రీనివాస్ పేరిట రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వాపోయింది. దీంతో కలత చెందిన రాజేశ్ సెల్ఫీ వీడియో తీసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని విలపించింది. వినయ్, శ్రీనివాస్ వారి పేరిట చేసుకున్న భూమి అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసి, తనతో పాటు, తన బిడ్డకు న్యాయం చేయాలని విన్నవించింది. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం, మంత్రులు జోక్యం చేసుకొని తగు చర్యలు తీసుకోవాలని కోరింది.

చర్చనీయాంశంగా వెదురు కొనుగోలు

వెదురు బొంగులను తీసుకువచ్చిన లారీ

మంచిర్యాలటౌన్, సెప్టెంబర్ 30 : మంచిర్యాల మున్సిపాలిటీలో వెదురు కర్రల కొనుగోలు వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. రూ.5 లక్షల పట్టణ ప్రగతి నిధులతో నాటిన మొక్కలకు సపోర్టుగా ఉండేందుకు వెదురు కర్రలు కొనుగోలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం సరైనదే అయినా, వానాకాలం చివరన సరఫరా చేయడంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. మొక్కలు నాటే ప్రక్రియ జూలై మొదటివారం నుంచి ప్రారంభిస్తారు. ఆ సమయంలో వార్డులతో పాటు, రహదారులకు ఇరుపక్కలా, పార్కు స్థలాలు, ఇతర ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో నాటే మొక్కలు నిటారుగా పెరిగేందుకు సపోర్టుగా కడుతారు. అలాగే మొక్క సంరక్షణ కోసం ఏర్పాటుచేసే ట్రీగార్డు పడిపోకుండా ఉండేందుకు కూడా వాటిని వాడుతారు. అయితే వర్షాకాలం అంతా ముగిసిన తరువాత సరఫరా కావడమేమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అధికారుల నిర్లక్ష్య ధోరణి వల్లనే ఇలా జరిగి ఉంటుందన్న అభిప్రాయాలూ వ్యక్తమవుతున్నాయి. చిత్తశుద్ధి కలిగిన వారైతే వర్షాకాలం సీజన్ ప్రారంభానికి ముందే తెప్పించి అందుబాటులో ఉంచుకునే వారన్న వ్యాఖ్యలూ వినిపిస్తున్నాయి. ఇప్పుడు తెచ్చి స్టోర్‌రూంలో భద్రపరిస్తే సగానికి పైగా పాడైపోయే అవకాశాలుంటాయని పలువురు అంటున్నారు. ఈ విషయమై మున్సిపల్ ఏఈ రాజేందర్‌ను వివరణ కోరగా, హరితహారం కార్యక్రమం కోసం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ కర్రలను ఎప్పుడైనా వాడుకోవచ్చునని వివరించారు.

విరమణ కార్మికులకు సన్మానాలు

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 30 : శ్రీరాంపూర్ ఏరియా గనులపై విరమణ కార్మికులను సోమవారం అధికారులు, నాయకులు ఘనంగా సన్మానించారు. శ్రీరాంపూర్ ఆర్కే-6 గనిలో విరమణ పొందిన ఎం సత్యనారాయణ, సంకె రామయ్య, నాయిని వెంకయ్యను మేనేజర్ తిరుపతి, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి సంఘం సదానందం సత్కరించారు. గని సేఫ్టీ ఆఫీసర్ కాదాసి శ్రీనివాస్, డిప్యూటీ మేనేజర్ కొమురయ్య, వెంటిలేషన్ ఆఫీసర్ ఏ శ్యాంకుమార్, ఆర్ మహేశ్, సీనియర్ పీవో సురేందర్, నాయకులు నగేశ్, రాంచందర్, భీరయ్య, శ్రీనివాస్, సంతోష్ పాల్గొన్నారు. అలాగే ఆర్కే న్యూటెక్ గనిపై విరమణ పొందిన కార్మికులను ఏజెంట్ రాముడు, మేనేజర్ స్వామి రాజు సన్మానించారు. ఇక్కడ ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి ఆకుల లక్ష్మణ్, సేఫ్టీ ఆఫీసర్ కొట్టె రమేశ్, సీనియర్ పీవో పాల్ సృజన్, ఈఈ రాజగోపాలచారి, సర్వే ఆఫీసర్ పిచ్చేశ్వర్‌రావు పాల్గొన్నారు.

కాసిపేట 1వ, 2వ గనుల్లో..

కాసిపేట, సెప్టెంబర్ 30 : మందమర్రి ఏరియా కాసిపేట 1వ గనిలో ఎస్‌డీఎల్ ఆపరేటర్ కొండ కుమార స్వామి, సపోర్ట్‌మన్ కల్యాణం దామోదర్, స్వీపర్ చోటిన్ విరమణ పొందగా, గని మేనేజర్ భూ శంకరయ్య, గుర్తింపు సంఘం నాయకులు, గని అధికారులు, తోటి ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. గని మేనేజర్ భూ శంకరయ్య, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేశ్, పిట్ సెక్రెటరీ మీనుగు లక్ష్మీనారాయణ, రక్షణాధికారి రవీంద్ర, వైస్ ప్రెసిడెంట్ బియ్యాల వెంకటస్వామి, డిప్యూటీ మేనేజర్ వెంకటేశ్, సీనియర్ వెల్ఫేర్ ఆఫీసర్ మీర్జా గౌస్, బన్న లక్ష్మణ్ దాస్, రాజేందర్, రవి, టీబీజీకేఎస్ నాయకులు వొడ్నాల రాజన్న, శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే కాసిపేట 2 ఇంక్లైన్ గనిపై మైనింగ్ సర్దార్ తీర్థాల చంద్రయ్యను అధికారులు, నాయకులు నిర్వహించారు. గని మేనేజర్ లక్ష్మీనారాయణ, పిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్, బొద్దుల వెంకటేశ్, సుభాష్, చంద్రబోస్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

కాసిపేట గనిపై ఏఐటీయూసీ సమావేశం

కాసిపేట, సెప్టెంబర్ 30 : మందమర్రి ఏరియా కాసిపేట గనిపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పీఎల్ఆర్ బోనస్ సాధనపై సమావేశం నిర్వహించారు. ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేశ్, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు బియ్యాల వెంకటస్వామి మాట్లాడుతూ.. గని కార్మికులకు పీఎల్ఆర్ బోనస్‌పై 29వ తేదీన ఢిల్లీలో జేబీసీసీఐ సమావేశం నిర్వహించారన్నారు. నాయకులు రవీంద్ర కుమార్ అర్జిత్ సింగ్‌తో పాటు నాలుగు జాతీయ కార్మిక సంఘాలు పాల్గొన్నట్లు వివరించారు. ఈ చర్చల్లో 2022-23 ఏడాదికి రూ.85,500 ఇవ్వడం జరిగిందని, 2023-24కు రూ.8250 పెరుగుదలతో రూ.93,250 పీఎల్ఆర్ బోనస్ ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకరించినట్లు తెలిపారు. పిట్ కార్యదర్శి మీనుగు లక్ష్మీనారాయణ, వీ రాజేందర్, పార్వతి సురేశ్, చిప్పరి శ్రీహరి, రంజిత్ కుమార్, బల్లెం శ్రీనివాస్, బియ్యాల రాజన్న, ఆంజనేయులు, సురేశ్, లక్ష్మణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ అచీవ్ మెంట్ సర్వేకు సిద్ధం చేయాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, సెప్టెంబర్ 30 : విద్యార్థులకు అభ్యాసన పఠనాన్ని అలవాటు చేసి, నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే 2024కు సిద్ధం చేయాలని ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారి పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని సూచించారు. కేంద్ర విద్య, మానవవనరుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేలో భాగంగా 3, 6, 9 తరగతి విద్యార్థులకు ర్యాండమైజేషన్ ప్రకారం పాఠశాలలను ఎంపిక చేసి, పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందుకు విద్యార్థులను సిద్ధం చేయాలని, నాణ్యమైన విద్య అందించాలని, మౌఖిక పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. అనంతరం హెచ్ఎంలకు అభ్యాసన ప్రాదీపిక పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారులు, పాఠశాలల హెచ్ఎం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

క్వార్టర్ల కేటాయింపునకు కౌన్సెలింగ్

మందమర్రి, సెప్టెంబర్ 30 : మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాల ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయించేందుకు సోమవారం మందమర్రి పట్టణంలోని సింగరేణి సీఈఆర్ క్లబ్‌లో అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఏరియాలో 90 క్వార్టర్లను ప్రకటించగా, 91 మంది దరఖాస్తు చేసుకున్నారు. సీనియారిటీ ప్రకారం 26 మంది ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులకు క్వార్టర్లను కేటాయించినట్లు ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ తెలిపారు. ఇన్‌చార్జి ఎస్‌వోటూ జీఎం రవీందర్, డీజీఎం(ఐఈడీ) రాజన్న, డీవైపీఎం మైత్రేయ బంధు, ఓఎస్ రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

కోలిండియా స్థాయిలో పతకాలు సాధించాలి

రెబ్బెన, సెప్టెంబర్ 30 : సింగరేణి క్రీడాకారులు కోలిండియా స్థాయిలో పతకాలు సాధించాలని బెల్లంపల్లి ఏరియా ఇన్‌చార్జి ఎస్‌వోటూ జీఎం ఉమాకాంత్ సూచించారు. వర్క్‌పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ 91వ వార్షిక క్రీడల్లో భాగంగా బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి శ్రీ భీమన్న క్రీడామైదానంలో సోమవారం నియర్ బై ఏరియా బాస్కెట్‌బాల్ పోటీలు నిర్వహించారు. మందమర్రి, బెల్లంపల్లి ఏరియాల క్రీడాకారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పీవో ప్రశాంత్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ అశోక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కిరణ్‌బాబు, జనరల్ కెప్టెన్ చంద్రకుమార్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులు, రక్షణకు కృషి

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 30 : సింగరేణి కార్మికుల హక్కులు, రక్షణ కోసం ఏఐటీయూసీ కృషిచేస్తుందని యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ పేర్కొన్నారు. శ్రీరాంపూర్ ఆర్కే-5గనిపై సోమవారం ఆయన మాట్లాడారు. ఏఐటీయూసీ పోరాడి కార్మికులకు సంస్థ లాభాల వాటా సాధించడం వల్లే ప్రభుత్వాలు కొనసాగిస్తున్నాయని చెప్పారు. సంస్థలో రాజకీయ జోక్యంతోనే గందరగోళ పరిస్థితులున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, ఏరియా కార్యదర్శి ప్రసాదరెడ్డి, పిట్ కార్యదర్శి నర్సింహారావు, నాయకులు సత్తిరెడ్డి, మల్లేశ్, బోగ మధునయ్య, జీపీ రావు పాల్గొన్నారు.

కార్మికులకు ప్రశంసా పత్రాలు

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 30 : శ్రీరాంపూర్ ఆర్కే న్యూటెక్ గనికి చెందిన పలువురు కార్మికులు అవయవదానం చేసేందుకు ముందుకు వచ్చారు. సోమవారం గనిపై సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదానం, అవయవ దానంపై ఉద్యోగులకు ఏజెంట్ రాముడు, మేనేజర్ స్వామిరాజు కార్మికులకు అవగాహన కల్పించారు. అవయవదానం చేసేందుకు ముందుకు వచ్చిన ఉప్పాల సంపత్, మహేందర్, శ్రీనివాస్, సాగర్‌ను అభినందిస్తూ వారికి ఏజెంట్ ప్రశంసా పత్రాలు అందించారు. సేఫ్టీ ఆఫీసర్ కొట్టె రమేశ్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి ఆకుల లక్ష్మణ్, సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు సీహెచ్ లింగమూర్తి, కార్యదర్శి నూక రమేశ్, సీనియర్ పీవో పాల్ సృజన్, ఈఈ రాజగోపాలచారి, సర్వే ఆఫీసర్ పిచ్చేశ్వర్‌రావు, మెకానికల్ ఫోర్మెన్ కర్ని వెంకటేశం పాల్గొన్నారు.

ఎన్ మైనస్ వన్ విధానాన్ని ఎత్తివేయాలి

మందమర్రి, సెప్టెంబర్ 30 : సింగరేణిలో అత్యవసర పారామెడికల్ సిబ్బందికి ఎన్ మైనస్ వన్, పీహెచ్‌డీలో 50 శాతం అనే నిబంధనలను ఎత్తివేయాలని హెచ్ఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు జే శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక యూనియన్ కార్యాలయం వద్ద ఆయన నాయకులతో కలసి మాట్లాడారు. టెక్నీషియన్లు, మైనింగ్ ఆపరేటర్స్ తదితర అత్యవసర సిబ్బందికి ఈ లోపభూయిష్టమైన నిబంధనలు విధించడం సరైన విధానం కాదన్నారు. కేంద్ర ఉపాధ్యక్షుడు పార్వతి రాజిరెడ్డి, వెల్ది సుదర్శన్, ఎర్ర శ్రీనివాసరెడ్డి, రామస్వామి, థామస్ పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 30 : శ్రీరాంపూర్ ఆర్కే-8 కాలనీ డిస్పెన్సరీలో సోమవారం ప్రపంచ హృదయ దినోత్సవ అవగాహన కరపత్రాలను జీఎం సంజీవరెడ్డి, డీవైసీఎంవో డాక్టర్ రమేశ్‌బాబు విడుదల చేశారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు గుండెపోటుపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గుండె సంబంధిత వ్యాధులపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లోక్‌నాథ్‌రెడ్డి, డాక్టర్ మనీష, పింకి, పిట్ కార్యదర్శి విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఉద్యోగులకు గనులపై రక్షణ కరువు

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 30 : గనులపై ఉద్యోగులకు రక్షణ కరువవుతున్నదని, కనీస వసతులు, సౌకర్యాలు కల్పించడంలో యాజమాన్యం వైఫల్యం చెందిందని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు ఆరోపించారు. శ్రీరాంపూర్‌లో సోమవారం ఆయన మాట్లాడారు. శ్రీరాంపూర్ ఆర్కే-5 గనిపై కార్మికుల కబ్‌బోర్డులను దొంగలు పగులగొట్టి మొబైల్ ఫోన్లు, నగదు ఎత్తుకెళ్లారని పేర్కొన్నారు. యాజమాన్యం ఏర్పాటు చేసిన రక్షణ సిబ్బంది ఏం చేశారని ప్రశ్నించారు.

ఉద్యోగులకు బహుమతులు

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 30 : ఆర్కే-7 గనిలో అధిక ఉత్పత్తి సాధించిన ఎస్డీఎల్ ఆపరేటర్లు మారెపల్లి సారయ్య, పల్లెర్ల తిరుపతికి ఏజెంట్ రాముడు, మేనేజర్ జెంగిల్ తిరుపతి బహుమతులు అందించి, అభినందించారు. సేఫ్టీ ఆఫీసర్ సంతోష్‌రావు, ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్‌రావు, ఈఈ ప్రవీణ్, రమేశ్, వెంటిలేషన్ ఆఫీసర్ జగదీష్, సీనియర్ పీవో సంతన్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి బేర రవీందర్, ఏరియా కార్యదర్శి ఎం సారయ్య పాల్గొన్నారు.